# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 14 డిసెంబర్ 2025 | పేజీలు : 10




2లో

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



2లో




# రెండవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం



2లో

## రానున్నది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే

ఎమ్మెల్యే చింత ప్రభాకర్





## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి ఇంటింటి ప్రచారం లో అభ్యర్థి పాల్వంచ కృష్ణ గౌడ్

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 13:** బ్యాట్ గుర్తుకు ఓటెసి ఆశీర్వదించాలని కొల్చారం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పాల్వంచ కృష్ణ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొల్చారంలో శనివారం నాడు ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు రామాగౌడ్, రాజ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవకై బరిలో నిలిచా

## కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి ఇంటింటి ప్రచారం లో బీజేపీ అభ్యర్థి అనూష శివ ప్రసాద్





**కొల్చారం (ప్రజా జ్యోతి) డిసెంబర్ 13:** కత్తెర గుర్తుకు ఓటెసి అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని పట్ట భద్రురాలు ఎనగండ్ల సర్పంచ్ అభ్యర్థి కోరవొయిన అనూష శివప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న ఎనగండ్లలో నాల్గవ రోజు శనివారం ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ చేసే అభివృద్ధి పనులను తెలుపుతూ బిజెపి పార్టీ తరపున మరోసారి అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు బిజెపి పార్టీ నాయకులు కోరబోయిన శివప్రసాద్ తో పాటుమన్నె సుభాష్,ఒగ్గు మహేష్, కోరబోయిన అనిల్, కోరబోయిన సత్యనారాయణ, గంపల ప్రవీణ్,మన్నె శంకర్, మన్నె పద్మ,హర్షవర్ధన్ రెడ్డి, నారా గౌడ్,రేపు మల్లేశం, ఉశన్న గారి దిలీప్,కోరబోయిన నాగేష్, ఏశబోయిన దుర్గమ్మ, ఏసబోయిన శ్రీశైలం,కుసాంగిశ్రీశైలం,కోరబోయిన లక్ష్మి, పోరాబోయిన శ్రీశైలం,మదారి హరిప్రసాద్, మదారి నికిత,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వారికి నిర్మల, ఓడిన వారికి జగ్గారెడ్డి సన్మానం

**సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ కండువా తో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులతో పాటు, ఓడిన సర్పంచ్, వార్డ్ అభ్యర్థులతో సమావేశం**

**కొండాపూర్ సర్పంచ్ గా పోరాడి ఓడిన మస్కు అలివేని నర్సింహారెడ్డి కి సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమిస్తున్నట్లు ప్రకటించిన జగ్గారెడ్డి**



సంగారెడ్డి, డిసెంబర్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు .
సంగారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, ఉప సర్పంచ్ లను డిసిసి అధ్యక్షురాలు..టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పార్టీ కండువాయిస్పార్టీ కండువా వేసి సన్మానించారు సన్మానించారు. సంగారెడ్డి నియోజక వర్గంలో 45 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల విజయం సాధించారు.

**ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ**

నేను రాకున్నా మీరు గెలిచి రావాలని చెప్పిన, నేను ప్రచారానికి రాకున్నా పార్టీ బలం మీ యక్తి,శక్తితో గెలిచి వచ్చారు..మీ కృషి, కష్టంతో పాటు అన్ని వర్గాల , అన్ని మతాల సహకారంతో గెలిచి వచ్చారు. కండువా వేసుకుని గెలిచిన వారు నా సర్పంచ్ లు, కండువా వేసుకుని ఓడిపోయిన సరే వారు నాకు సర్పంచ్ లు అని ముందే చెప్పానని ఆయన గుర్తు చేశారు. గెలిచిన వారికి నిర్మలా , ఓడిన వారికి నేను సన్మానం చేస్తా... ఎందుకంటే నేను కూడా ఓడిపోయిన కాబట్టి అలా చెప్పాను. నేను రాకున్నా గెలిచి చూపించారు.. మీ అందరికీ నా అభినందనలు.
కాంగ్రెస్ పార్టీ రెబల్ గా నిలబడి గెలిచిన వారికి నో ఎంట్రీ అన్నారు. ఇండిపెండెంట్ గా గెలిచిన వారు కాంగ్రెస్ లోకి రావాలనుకుంటే బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు నిర్ణయం తీసుకోవాలని తెలిపారు . కొండాపూర్ సర్పంచ్ గా ఓడిపోయిన మస్కు అలవేని నర్సింహ రెడ్డి ని సదాశివ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తున్నట్లు జగ్గారెడ్డి సమావేశంలో ప్రకటించారు.

# అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

**కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్**

**శివ్వంపేట సర్పంచ్ పోరు ఉత్కంఠభరితం - కాంగ్రెస్,బిఆర్ఎస్ మధ్య హెూరాహెూరీ పోటీ**







శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 13:మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.మిగిలిన గ్రామ పంచాయతీలలో ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. ముఖ్యంగా మండల కేంద్రం శివ్వంపేటలో సర్పంచ్ పదవికి పోటీ హెూరాహెూరీగా మారింది. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా వారాల గణేష్ బరిలో ఉండగా, బిఆర్ఎస్ తరపున రాజీపేట వెంకటేష్ పోటీ చేస్తున్నారు.మొత్తం ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ, ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే అసలు పోటీ నెలకొని ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారాల గణేష్ తన విజయంపై పూర్తి ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ సమర్థవంతంగా అందించడం తమకు అనుకూలంగా మారిందని ఆయన తెలిపారు.ప్రభుత్వ పథకాల అమలే తన విజయానికి ప్రధాన కారణమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే మొదటి విడతగా వచ్చిన ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండటం ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు.ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులుగా ఉన్నారని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటింటికీ చేరుతాయన్న విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థుల వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే తొలి విడత ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు.తప్పకుండా తాను గెలుపొందుతానని,గెలిచిన అనంతరం శివ్వంపేట మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని గణేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అని విజ్ఞప్తి చేస్తున్నారు,ఇదిలా ఉండగా ప్రచారంలో అభ్యర్థుల భార్యలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థుల భార్యలు పోటాపోటీగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మహిళలు, యువతులలో ప్రచారానికి మరింత ఉత్సాహం,వేగం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. మొత్తంగా శివ్వంపేట సర్పంచ్ ఎన్నికలు మండలవ్యాప్తంగా ఆసక్తికరంగా మారి, ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.



## గ్రామ సేవకై బరిలో నిలిచా

### బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

### ఇంటింటి ప్రచారం లో

### బీజేపీ అభ్యర్థి చిట్కూల మౌనిక గిరి

**కొల్లారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 13:** బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని రంగంపేట్ సర్పంచ్ అభ్యర్థి చిట్కూల మౌనిక గిరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న రంగంపేట్ లో శనివారం నాడు ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ చేసే అభివృద్ధి పనులను తెలుపుతూ బిజెపి పార్టీ తరపున తొలిసారి రి అవకాశం ఇచ్చినందున బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు బిజెపి పార్టీ నాయకులు పోచేందర్, గంగరాజు, లక్ష్మి నారాయణ, సాయి కుమార్, దుర్గ ప్రసాద్, రీత్విక్, ప్రదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి.. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**-కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులే..**

**-నన్ను గెలిపిస్తాయని ఆశిస్తున్నా..**

**-కాంగ్రెస్ అభ్యర్థి బీరందర్ విజయ్ కుమార్**

**నారాయణఖేడ్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగనత్పూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వీరేందర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శనివారం జగనత్పూర్ గ్రామంలో గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ప్రతి పక్ష సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉన్నా ఓటర్ల మద్దతు మాత్రం తనకు ఉన్నట్లు అయన అన్నారు. తనను దీవించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అలాగే ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అభ్యర్థి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన నియోజకవర్గ సర్పంచులకు ఘనంగా సన్మానించిన నిర్మల రెడ్డి, జగ్గారెడ్డి




**కొండాపూర్ ప్రజా జ్యోతి**
సంగారెడ్డి నియోజకవర్గంలో కంది, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, ఉప సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. ఎన్నికల్లో పోరాడి ఓడిపోయిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ అభ్యర్థులను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. శనివారం కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని వెంకటేశ్వర గార్డెన్స్ లో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 45 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... తను రాకున్నా మీరు గెలిచి రావాలని చెప్పిన... తను ప్రచారానికి రాకున్నా పార్టీ బలం మీ యుక్తి, శక్తితో గెలిచి వచ్చారని కొనియాడారు. మీ కృషి, కష్టంతో పాటు అన్ని వర్గాల, అన్ని మతాల సహకారంతో గెలిచి వచ్చారన్నారు. కాంగ్రెస్ కండువా వేసుకుని గెలిచిన వారు నా సర్పంచులు, కండువా వేసుకుని ఓడిపోయిన సరే వారు నాకు సర్పంచ్ లు అని ముందే చెప్పానని తెలిపారు. గెలిచిన వారికి నిర్మలా.. ఓడిన వారికి తను సన్మానం చేస్తా... ఎందుకంటే తను కూడా ఓడిపోయానన్నారు. తను రాకున్నా గెలిచి చూపించారు. వాళ్లందరికీ అభినందించారు. కాంగ్రెస్ పార్టీ రెబల్ గా నిలబడి గెలిచిన వారికి నో ఎంట్రీ. ఇండిపెండెంట్ గా గెలిచిన వారు కాంగ్రెస్ లోకి రావాలనుకుంటే బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కొండాపూర్ సర్పంచ్ గా ఓడిపోయిన నర్సింహ రెడ్డికు సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తున్నట్లు ప్రకటించిన జగ్గారెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ జూలకంటి ఆంజనేయులు, సిడిసి చైర్మెన్ గడీల రామ్ రెడ్డి, కొండాపూర్, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభు, సిద్దన్న, రఘు, జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్ లను సందర్శించిన జిల్లా ఎస్పీ

## ఫ్రీ అండ్ ఫైర్ ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా ఎన్నికల విధులకు వెళుతున్న సిబ్బందికి పలు సూచనలు

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.**

**జహీరాబాద్, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** డిసెంబర్ 14న జిల్లా వ్యాప్తంగా 10-మండలాలలో జరగనున్న రెండవ విడత ఎన్నికలలో భాగంగా ఈ రోజు జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఎన్నికల విధులకు వెళుతున్న సిబ్బంది, రూట్ మొబైలు అధికారు లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రశాంత వాతారణంలో ఎన్నికలను నిర్వహించేదుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఎన్నికల విధులలో సిబ్బంది



చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. డీఆర్సీ సెంటర్ నుండి బయలుదేరి తిరిగి రేపు డీఆర్సీ సెంటర్ కు వచ్చే వరకు పోలింగ్ సిబ్బందికి, బ్యాలెక్ట్ బాక్స్ లకు రక్షణను కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత పోలింగ్ కేంద్రానికి అన్ని దారులలో 100 మీటర్ల దూరంలో వైట్ లైన్ లేదా సున్నపు ముగ్గు వేయించుకోవాలని, 100 మీటర్స్ లోపల ఎలాంటి ప్రచారాలకు అనుమతించ కూడదని అన్నారు. ఎన్నికల విధులలో అప్రమత్తంగా ఉండి, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అందించాలే కానీ ఎలాంటి తొందరపాటు నిర్ణయాలను తీసుకోకూడదని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని సిబ్బందికి సూచించడం జరిగింది. జిల్లా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్స్ శివలింగం, తదితరులు ఉన్నారు.

## ఎవరైనా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: కంగ్టి సీఐ



సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ డిసెంబర్ 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకటేష్ రెడ్డి శనివారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ... సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ మండలం, మండల పరిధిలో ప్రజలకు సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరిక ఎన్నికల దృష్ట్య ఎన్నికల కమిషన్ అన్నీ గమనిస్తోంది. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న వేళ.. 'ఏం ఫర్వాలేదులే' అన్న ధోరణితో ఎవరు ఉల్లంఘనలకు పాల్పడినా కేసులు తప్పవని అన్నారు. ఒక్కసారి కేసు నమోదైతే అది కొన్నేళ్లపాటు వెంటాడుతూనే ఉంటుందని, నేరం నిరూపితమైతే తగిన మూల్యం కూడా చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో తాగి న్యూసెన్స్ చేసినా, ఎదుటి వారిని రెచ్చగొట్టినా, గొడవకు దారి తీసిన, ఎదుటి వారి ప్రచారానికి అడ్డు పడిన, లాండ్ ఆడర్ సమస్యను సృష్టించిన భారి మూల్యం చెల్లించుకావలిసి వస్తుంది, తిప్పలు తప్పవన్నారు. కేసులది ఏముందిలే...అని చాలామంది బాహాటంగానే నిబంధనలను ఉల్లంఘిస్తుంటారు, కానీ అవి నమోదైతే కొన్నేళ్లపాటు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి ఉంటుంది, సదరు నాయకులు ఎన్నికల్లో పాల్గొన్న ప్రతిసారీ ఈ కేసుల గురించి ప్రస్తావించాలి. కొన్ని ప్రభుత్వ పథకాల వంటివి పొందాలన్నా కేసుల ప్రస్తావన తప్పనిసరి, ప్రభుత్వ ఉద్యోగాలు, ముఖ్యంగా పోలీసు శాఖలోకి ఎంపిక కావాలంటే కేసులు కచ్చితంగా అడ్డంకిగా మారతాయని ఇక విదేశాలకు వెళ్లాల్సి వస్తే పాస్‌పోర్ట్ కు దరఖాస్తు చేసుకుంటే ఈ కేసులు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. అందుకే ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిల్సిన అవసరం ఉంది కాబట్టి జరా జాగ్రత్త అని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

సంగారెడ్డి, డిసెంబర్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:- జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్, సిద్దిపేట జిల్లాలో ఆరవ తరగతిలో 80 సీట్ల కై 2026 టి27 విద్యా సంవత్సరంలో ప్రవేశానికై నిర్వహింపబడిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ ఎంపిక పరీక్ష 2026 శనివారం నాడు ప్రశాంతంగా జరిగిందని విద్యాలయ ప్రధాన చార్యులు శ్రీ దాసి రాజేందర్ గారు తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తము 4754 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 3976 మంది హాజరయ్యారు .778 మంది గైర్హాసరయ్యారు. హాజరు శాతము 83.63. మెదక్ జిల్లాలో ఆరు కేంద్రాల్లో 11 97 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 1002 అభ్యర్థులు హాజరయ్యారు .195 మంది గైర్హాజరయ్యారు .హాజరు శాతం 83.70.సిద్దిపేట జిల్లాలో గల ఏడు కేంద్రాలలో 1739 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారు .అందులో 1453 మంది హాజరయ్యారు .286 మంది గైర్హాజరయ్యారు. హాజరు శాతము 83.55. సంగారెడ్డి జిల్లాలో 1818 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 1512 మంది అభ్యర్థులు హాజరయ్యారు .306 మంది అయ్యారు హాజరు శాతం 83.16.ఉమ్మడి జిల్లాలో సుమారు 22 పరీక్ష కేంద్రాలలో నిర్వహింపబడిన ఈ ప్రవేశ ఎంపిక పరీక్ష విజయవంతంగా పూర్తి అయినందుకు సహకరించిన మూడు జిల్లాల కలెక్టర్లకు, మూడు జిల్లాల విద్యాశాఖ అధికారులకు మరియు వారి సిబ్బందికి ప్రిన్సిపాల్ గారు తమ ధన్యవాదాలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సంబంధిత మండల విద్యాధికారులు మరియు రెవెన్యూ విభాగం అధికారులు సందర్శించడమైనది.

# పేట మండలంలో సర్పంచి పోటీలో ఢీకొంటున్న యువతరం

### పార్టీల ప్రమేయం లేకుండానే అభ్యర్థులకు ఓటర్ల మద్దతు,,,,,

### పోటా పోటీగా ప్రచారాలు పోలింగ్కు సిద్ధమైన రామాయంపేట మండలం,,,,

### మెదక్ ఆర్డీవో సమీక్ష పోలింగ్ కేంద్రాల సందర్శన,,,,,,

### 16 గ్రామపంచాయతీల ప్రాంతాలకు తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది,,,,,,






ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 13 రామాయంపేట మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఎక్కువ శాతం లో యువతరం అభ్యర్థులు ఏమాహేమీలైన అనుభవ అభ్యర్థులతో పోటీ పడుతున్నారు ప్రచారంలో దూసుకు వెళ్లడమే కాకుండా వినూత్న రీతిలో ఓటర్లను ప్రభావితం చేశారు దంతపల్లి కిషన్ తండా పర్వతాపూర్ కాట్రియాల్ లక్ష్మాపూర్ ప్రగతి ధర్మారం కోనాపూర్ ఆర్ వెంకటాపూర్ అక్కన్నపేట గ్రామ పంచాయతీల్లో యువకుల పోటీ దీటుగా అనుభవం గల అభ్యర్థులను ఢీకొంటున్నారు.గెలుపు ఓటములకు నిర్ణయించే యువత ప్రచారం జోరుగా కొనసాగింది.ముఖ్యంగా కోనాపూర్ లో ప్రగతి ధర్మారం దంతపల్లి గ్రామ పంచాయతీలో యువకులు బాగా వేసే ఆస్కారం ఉందని పరిశీలకులు అంటున్నారు. పార్టీల ప్రమేయం లేకుండా ఓటర్లు కూడా తమకు నచ్చిన అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నారు.కొన్ని గ్రామ పంచాయతీలో ఇండిపెండెంట్ అభ్యర్థులకు పట్టం కట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని పరిశీలకులు అంటున్నారు.నేడు జరిగే పోలింగ్ కోసం గ్రామపంచాయతీలకు పోలింగ్ సిబ్బందిని సామాగ్రిని బ్యాలెట్ బాక్సుల ను బస్సుల్లో ఆయా గ్రామపంచాయతీలకు తరలించారు మెదక్ ఆడియోమెదక్ ఆర్డిఓ రమాదేవి ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష జరిపి ఆయా ప్రాంతాలకు తరలించారు. రామాయంపేట తాసిల్దార్ రజనీ కుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం నా బలగం

### సేవ ప్రజా తీర్పుకు శిరసా వహిస్తా పి మల్లమ్మ పాండురంగారెడ్డి

నారాయణఖేడ్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం బిల్లాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల మల్లమ్మ పాండురంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ బలపరిచిన అభ్యర్థి పట్లోళ్ల మల్లమ్మ పాండురంగారెడ్డి లను సర్పంచ్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని వారు బిల్లాపూర్ ప్రజలకు కోరారు. మూడో విడత సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల మల్లమ్మ పాండురంగారెడ్డి గ్రామంలోని గల్లీలను తిరుగుతూ..... ప్రజలతో నేరుగా మాట్లాడుతూ..... తన 40 సంవత్సరాల రాజకీయంలో ఒక్కసారి మీకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని, నా మనసు పదే పదే లోనో నా చింతిస్తుందని తెలిపారు. బిబె ల్లాపూర్ ప్రజలు మీరు ఎ తీర్పు ఇచ్చిన చివరి శ్వాస వరకు గ్రామంలోని పండు ముసలి నుండి పసి పాప వరకు నా శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. నా ఆశ ఆశయం ప్రజలేనని ప్రజల క్షేమం కోసం తాను ఏ త్యాగానికైనా ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటానన్నారు. జీవితం నీటి మీద బుడగ లాంటిదని పగలు ప్రతీకారాలు జోలికి నేను పోను అన్నారు. గ్రామ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులేనని అందరికీ కంటికి రెప్పలాగా చూసుకోవడమే నా మొదటి సంకల్పం అన్నారు. ప్రజా సేవలో ఉన్న తృప్తి ప్రపంచంలో దేంట్లో లేదని, నిత్యం ప్రజా సేవలో నిమగ్నం అవ్వడమే నా కల అన్నారు. మనిషి మరణించినప్పుడు బాధపడేకన్నా బతికుండగానే తృప్తి పరచడం మనిషి గొప్పతనం అన్నారు.

